ఏనుగు రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి



కొమురవెల్లిలో పట్టభద్రురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చేర్యాలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బాల్‌నర్సయ్య తదితరులు

కొమురవెల్లి, మే 24: వరంగల్-నల్లగొండ- ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప పట్టభద్రులను కోరారు. శుక్రవారం కొమురవెల్లి మండల కేంద్రంలో పట్టభద్రుల ఇంటికివెళ్లి పనిచేసే వారికే పట్టం కట్టాలని కోరారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును గమనించడంతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కరికి కూడా ఉద్యోగాలు ఇవ్వలేదన్న విషయాన్ని గ్రహించాలన్నారు. ఉద్యోగ, నిరుద్యోగులను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓట్లతో బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు ఏర్పుల మహేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యం నర్సింహులుగౌడ్, గొల్లపల్లి కిష్టయ్య, కొండ శ్రీధర్, స్వాములపల్లి కనకచారి పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

చేర్యాల, మే 24 : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్ నర్సయ్య, ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, చేర్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి, నాలుగు మండలాల యూత్ ఇన్‌చార్జి శివగారి అంజయ్య, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు, శ్రీధర్‌రెడ్డి కోరారు. శుక్రవారం చేర్యాలతో పాటు మండలంలోని కడవేర్గులో ఈ నెల 27 జరగనున్న పట్టభద్రుల ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేశ్‌రెడ్డికి మొదటి పాధాన్యత ఓటు వేయాలని గ్రాడ్యుయేట్స్ ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగలందరికీ న్యాయం జరుగాలంటే బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని కోరారు.

బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

మద్దూరు(ధూళిమిట్ట), మే24: మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి మద్దతుగా ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేశారు. సలాఖపూర్, లద్దూర్, వంగపల్లి, కూటిగల్, తోర్నాల, బెక్కల్ రెడ్యానాయక్‌తండాల్లో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. మద్దూరులో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమాలలో పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్‌చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, ఎంపీటీసీలు గుజ్జ సమ్మయ్య, బొప్పె కనకమ్మ నాగయ్య, మాజీ సర్పంచ్‌లు వంగ భాస్కర్ రెడ్డి, జీడికంటి సుదర్శన్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం, మాజీ ఎంపీటీసీ భూర్గు నర్సింహులు, నాయకులు శెట్టె ఐలయ్య, కంతారెడ్డి మధుసూదన్‌రెడ్డి, బోయిని మనోహర్ పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

మద్దూరు(ధూళిమిట్ట), మే24: వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. శుక్రవారం ధూళిమిట్ట, మద్దూరు మండలాల్లోని వివిధ గ్రామాల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పట్టభద్రుల ఇంటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి, మాజీ జడ్పీటీసీ నాచగోని పద్మావెంకట్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు దుబ్బుడు దీపికావేణుగోపాల్‌రెడ్డి, చొప్పరి వరలక్ష్మీసాగర్, ముక్క కనకయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు స్వర్గం లక్ష్మయ్య పాల్గొన్నారు.

మద్దూర్: లద్దూర్‌లో పట్టభద్రులను ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి



మద్దూరు: ధూళిమిట్టలో పట్టభద్రులను ఓటు అభ్యర్థిస్తున్న తోట ఆగయ్య

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- సిద్దిపేట సీపీ అనురాధ

మాట్లాడుతున్న సీపీ అనురాధ

చేర్యాల, మే 24: వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ సూచించారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 27న పట్టభద్రుల ఉప ఎన్నికలను జిల్లాలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల పరిధిలో ప్రశాంతమైన వాతావరణంలో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నేడు (శనివారం) సాయంత్రం 4గంటల నుంచి ఈనెల 28 ఉదయం 8 వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా చేర్యాల పట్టణంలో మండల ప్రజాపరిషత్ పాఠశాలలో (2) పోలింగ్ కేంద్రాలు, కొమురవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో(1)పోలింగ్ కేంద్రం, మద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (1)పోలింగ్ కేంద్రం, ధూళిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (1)పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రా ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పా టు చేయడంతో పాటు ప్రతి పోలింగ్ కేంద్రానికి జియో ట్యాగింగ్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి ఎవరైనా ఉల్లంగించినా, ఎన్నికల సమయంలో ఏ చిన్న సంఘటన జరిగినా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూం నెంబర్ 8712667100, లేదా డయల్ 100కు ఫోన్ చేయాలని, సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

దౌల్తాబాద్ పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్

రాయపోల్,మే 24: వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ట శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖి చేశారు. వైద్య సిబ్బంది పనితీరుతో పాటు దవాఖానలోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన పోషకారలోపంతో ఉన్న పిల్లలను గుర్తించి వారికి చికిత్స అందించాలన్నారు. అవసరమైన వారిని ఎన్ఆర్‌సీ,జీజీహెచ్ సిద్దిపేటకు తరలించాలని సూచించారు. మాతా శిశుమరణాలను అరికట్టాలన్నారు. అత్యవసరమైన సమయంలో ఉపయోగించే మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఫార్మాసిస్ట్‌కు సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, ఏవో రవీందర్‌రెడ్డి, డానియల్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

హనుమాన్ మాల దీక్ష విరమణ బ్యానర్ ఆవిష్కరణ

బ్యానర్ ఆవిష్కరిస్తున్న సభ్యులు

కొండపాక(కుకునూరుపల్లి), మే 24: కొండపాక మండలంలోని దుద్దెడ హనుమాన్ దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో పురోహితులు భవానంద శర్మ చేతుల మీదుగా శుక్రవారం హనుమాన్ మాల దీక్ష విరమణ బ్యానర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవానంద శర్మ మాట్లాడుతూ హనుమాన్ మాల ధరించిన స్వాములకు దుద్దెడ ఆది పెరమాండ్ల హనుమాన్ దేవాలయంలో ఉచితంగా మాల విరమణ నిర్వహిస్తామని తెలిపారు. జూన్ 1వ తేదీ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఉదయం 3 గంటలకు హోమం, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేస్తామన్నారు.

వైద్యురాలిపై కేసు నమోదు

గజ్వేల్, మే 24: బాలింత మృతికి కారణమైన లక్ష్మీశ్రీనివాస నర్సింగ్ హోమ్ వైద్యురాలు మంజులపై కేసు నమోదు చేసినట్లు సీఐ సైదా తెలిపారు. గురువారం లక్ష్మీశ్రీనివాస నర్సింగ్ హోమ్‌లో మనోహరాబాద్ మండలం రామాయపల్లికి చెందిన జక్కుల భవాని మగబిడ్డకు జన్మనిచ్చిన తర్వాత వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చూపిన వైద్యురాలు మంజులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఉచిత సమ్మర్ క్రికెట్ క్యాంపు ముగింపు

సర్టిఫికెట్లు అందుకున్న క్రీడాకారులు

గజ్వేల్, మే 24: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొద్ది రోజులుగా గజ్వేల్‌లో నిర్వహించిన ఉచిత సమ్మర్ క్రికెట్ క్యాంపు శుక్రవారం ముగిసింది. శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులకు అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యుడు నర్సింహులు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీరక దారుఢ్యం, స్నేహభావం పెంపొందిస్తుందన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, దేశ స్థాయిలో రాణించేలా ఆటల్లో నైపుణ్యం ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ రాజేందర్‌రెడ్డి, బాకీ స్వామి, ఖాజాపాషా, శ్రీనివాస్, భాస్కర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నర్సన్నపేటలో పూజలు చేస్తున్న భక్తులు

నాభిశిల ఉత్సవాలు ప్రారంభం

మర్కూక్,మే24: మండలంలోని నర్సన్నపేటలో నాభిశిల ప్రథమ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నిర్వహించిన హోమంలో గ్రామానికి చెందిన దంపతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ మాధవీరాజిరెడ్డి, జడ్పీటీసీ మంగమ్మారామచంద్రం, భీంరెడ్డి, గీతా నర్సింహులు, వినోదారాంరెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

గజ్వేల్: కూలీలతో మాట్లాడుతున్న జిల్లా ఉపాధి హామీ ప్రత్యేకాధికారి శ్రీదేవి

గజ్వేల్, మే 24: ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమయ్యే కూలీలకు పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా ఉపాధి హామీ ప్రత్యేకాధికారి శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని దిలాల్‌పూర్, శేర్‌పల్లిలో ఉపాధి హామీ పనులు, డంపింగ్ యార్డులు, నర్సరీలు, పల్లెప్రకృతి వనాలు, పండ్ల తోటల పెంపకం, ఫాంపాండ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు కూలీ రూ. 300 వచ్చేలా చూడాలని, పని ప్రదేశంలో తాగునీళ్లు, ప్రథమ చికిత్స బాక్సులు, ఎండదెబ్బ తగులకుండా పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్, ఏపీడీ బాలాజీ, ఎంపీవో దయాకర్, ప్రత్యేకాధికారి నాగేందర్ పాల్గొన్నారు.

మొక్కలను జాగ్రత్తగా పెంచాలి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), మే 24: నర్సరీల్లో పెంచే మొక్కలు ఎండకుండా తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఉపాధి హామీ ప్రత్యేకాధికారి శ్రీదేవి అన్నారు. శుక్రవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని మోతెలో గ్రామ నర్సరీ, ఉపాధి హామీ పనులను పరిశీలించారు. వర్షాలు కురిసిన వెంటనే మొక్కలు నాటడానికి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మిరుదొడ్డి ఎంపీడీవో గణేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం పోరాటం చేస్తాం

జేఏసీ సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష పార్టీల నాయకులు

చేర్యాల, మే24: చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని జేఏసీ, అఖిలపక్ష పార్టీలు తీర్మానించాయి. శుక్రవారం చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని చేర్యాల నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆలిండియా పార్వర్డు బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరన్న అధ్యక్షతన చేర్యాల పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించినట్లు విమర్శించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జేఏసీ నాయకులు తాడెం ప్రశాంత్, బిజ్జ రాము, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బూర్గు సురేశ్, జిల్లా కార్యదర్శి తోకల ఉమారాణి, టీడీపీ అధ్యక్షుడు మిట్టపల్లి నారాయణరెడ్డి, సీపీఎం పార్టీ వివిధ మండలాల కార్యదర్శులు కొంగరి వెంకట్‌మావె, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మాజీ సర్పంచ్ తాడూరి రవిందర్ పాల్గొన్నారు.

కష్టపడి పనిచేయాలి

యూనిట్‌ను పరిశీలిస్తున్న జయదేవ్‌ఆర్య

హుస్నాబాద్‌రూరల్, మే 24: మండలంలోని పోతారం(ఎస్)లోని శ్రీశక్తి స్వశక్తి టైలరింగ్ యూనిట్‌ను శుక్రవారం సిద్దిపేట డీఆర్డీవో జయదేవ్‌ఆర్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలను టైలరింగ్ యూనిట్ పనివిధానం, యూనిఫామ్‌లు కుట్టే విధానంపై అడిగి తెలుసుకున్నారు. కష్టపడి పనిచేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవోలు వేణుగోపాల్‌రెడ్డి, జయరామ్, సెర్ప్ ఏపీఎం శ్రీనివాస్‌గౌడ్, ఏపీవోలు రమాదేవి, ప్రభాకర్, సీసీలు అశోక్, రవీందర్, శ్రీలత, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలి

గజ్వేల్, మే 24: మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో చేపడుతున్న మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ నర్సయ్య అన్నారు. శుక్రవారం 19వ వార్డులో అధికారులతో కలిసి ఆయన పర్యటించి మరమ్మతు పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. వేసవిలో తాగునీటి సమస్య రావద్దని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గుంటుక శిరీషారాజు, ఏఈ కిష్టన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.

అడవిపంది దాడిలో వ్యక్తికి తీవ్రగాయాలు

కొండపాక(కుకునూరుపల్లి), మే 24: అడవి పంది దాడిలో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన కొండపాక మండలంలోని దుద్దెడలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రామస్వామి గురువారం అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో నల్ల చెరువు సమీపంలో బహిర్భూమికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో అడవి పంది ఒక్కసారిగా దాడి చేసింది. ఈ సంఘటనలో రామస్వామి రెండు కాళ్లకు తీవ్రగాయాలు కావడంతో సమాచారం అందుకున్న 108 సిబ్బంది టెక్నిషియన్ మహేందర్, పైలట్ రమేశ్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని బాధితుడికి ప్రథమ చికిత్స చేయడంతో పాటు సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రామస్వామి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

ముగిసిన బీరప్ప ఉత్సవాలు

అగ్నిగుండాలపై నడుస్తున్న భక్తులు

కోహెడ మే 24: మండలంలోని చెంచల్‌చెర్వుపల్లిలో ఈనెల 12 నుంచి కొనసాగిని బీరప్ప కామరాతి ఉత్సవాలు ముగిశాయి. గ్రామ కురమ సంఘం అధ్వర్యంలో ఉత్సవాలు జరుపుకొన్నారు. శుక్రవారం ఎట్టిముల్లెలు మోయటం, అగ్నిగుండాలు, గారెడీ వేశం, ఇంద్రజాల ప్రదర్శన, ఒగ్గు గొల్లలను సంభ్రమా ఆశ్చర్యాలకు గురిచేశాయి. సంఘ నాయకులు చిగిరి కొంరయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కోనే శేఖర్, రాష్ట్ర కురమ సంఘం ఉపాధ్యక్షుడు యాదశంకర్, నాయకులు మీస కొంరయ్య, చిగిరి రాజమల్లయ్య, ఆవుల మహేందర్, భిక్షపతి, భీంరెడ్డి మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, ఇరుమల్ల యాదయ్య, బాలయ్య, కొంరయ్య, సంపత్, నర్సింహ, సూరు కుమార్, బీరేశ్ పాల్గొన్నారు.

అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలి

వర్గల్, మే 24: మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ప్రజలకు క్షమాపణచెప్పి ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు రైతులు పండించిన సన్న,దొడ్డురకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని బీజేపీ నాయకులు కోరారు. బీజేపీమండల అధ్యక్షుడు టేకులపల్లి బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు నాచారం నందన్‌గౌడ్ శుక్రవారం వర్గల్ తహసీల్దార్ బాల్‌రాజ్‌కు వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యక్షుడు పంజాల వెంకట్‌గౌడ్, బీజేపీ యువ మోర్చానాయకులు రవీందర్‌గౌడ్, నెంటూర్ మధుగౌడ్, బీజేపీ మండల నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

హుస్నాబాద్, మే 24: హుస్నాబాద్ పట్టణ శివారులోని కరీంనగర్ రోడ్డు పెట్రోల్ బంక్ సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో కోహెడ మండలం రామచంద్రాపూర్‌కు చెందిన జేరిపోతుల రాములు(43) మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న బైక్‌ను అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో రాము తలకు గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ బస్సు టైర్ల కింద ఇరుక్కుపోయింది. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఎస్సై మహేశ్ ఆధ్వర్యంలో మృతదేహాన్ని స్థానిక సర్కారు దవాఖానలోని మార్చురీకి తరలించారు.

జీలుగ విత్తనాలు సరఫరా చేయాలి

మిరుదొడ్డి, మే 24 : జీలుగ విత్తనాలు సరఫరా చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జీలుగ విత్తనాలను మిరుదొడ్డి మండలానికి సరి పడే విధంగా పంపిణీ చేయాలని కోరుతూ సిద్దిపేటలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి (డీఏవో) శివప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు బాల్‌రాజు, రాములు, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ బైరయ్య, నాయకులు కాస కిష్టయ్య, మల్లయ్య, కుమార్, సాయికుమార్ తదతరులు పాల్గొన్నారు.

20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

గజ్వేల్, మే 24: ట్రాలీ ఆటోలో ప్రభుత్వ రేషన్ బియ్యం తరలిస్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. తక్కువ ధరకు పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించేందుకు శుక్రవారం సంగాపూర్ మార్గంలో ఆటోలో 20క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దయమండతండాకు చెందిన వంకోదాత వెంకటేశ్, వంకోదాత చిన్నను పట్టుకున్నారు.

వసతులు కల్పించాలి

నాగపురిలో కూలీలతో మాట్లాడుతున్న సీఎఫ్‌వో శ్రీనివాస్

చేర్యాల, మే24: ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేసే కూలీలకు పని ప్రదేశంలో వసతులు కల్పించాలని స్టేట్ చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ శ్రీనివాస్ (సీఎఫ్‌వో)అధికారులను ఆదేశించారు. శుక్రవారం చేర్యాల మండలంలోని నాగపురి, ముస్త్యాలలో కొనసాగుతున్న ఉపాధి పనులు, నర్సరీలు, డంపింగ్‌యార్డు, పల్లెప్రకృతి వనాలను ఆయన సందర్శించి పరిశీలించారు. అంతకు ముందు సీఎఫ్‌వో ఉపాధి కూలీలతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఆర్డీవో జయదేవ్, ఏపీడీలు సతీశ్, శివాజీ, ఏపీవో మంజుల, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కూలీలకు వసతులు కల్పించాలి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), మే 24: పనులు చేసే ప్రదేశాల్లో ఉపాధి హామీ కూలీలకు వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండి శశిధర్ కోరారు. శుక్రవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలం రుద్రారంలో ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి పాల్గొన్నారు.

వైకుంఠ రథం వితరణ

వైకుంఠ రథాన్ని ప్రారంభిస్తున్న దాత చంద్రమౌళి

అక్కన్నపేట, మే 24: మండల కేంద్రానికి చెందిన నార్లపురం రామయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు నార్లపురం చంద్రమౌళి, రవి, కుటుంబ సభ్యులు శుక్రవారం రూ. 3 లక్షల విలువ చేసే వైకుంఠ రథాన్ని గ్రామ పంచాయతీకి వితరణ చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి సౌజన్యంతో గ్రామానికి వైకుంఠ రథాన్ని అందజేశారు. అనంతరం మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి దాత చంద్రమౌళితో పాటు వారి కుటుంబ సభ్యులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంతారావు, మాజీ సర్పంచ్ కాశబోయిన ఎల్లయ్య, కాశబోయినసమ్మయ్య, మెండయ్య, ఎల్లయ్య, అనిల్, బాలయ్య, కొమురయ్య, కనకయ్య, పరశురాములు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ మార్కెట్ సందర్శన

గజ్వేల్, మే 24: గజ్వేల్ బస్టాండ్ నిర్మాణంలో ఉండగా రోడ్లపైనే బస్సులు ఆగుతుండడంతో ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతున్నది. శుక్రవారం కూరగాయల మార్కెట్‌ను సందర్శించి అధికారులతో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడారు. కమిషనర్ నర్స య్య, మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ, మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్, బోస్, సమీర్ పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న 108 సిబ్బంది

సిద్దిపేట, మే 24: మద్యం తాగిన మత్తులో రోడ్డు పక్కన పడిపోయిన వ్యక్తిని 108 సిబ్బంది దవాఖానకు తరలించి అతడి వద్ద ఉన్న నగదును దవాఖాన పోలీస్ ఔట్ పోస్టులో అప్పగించి తమ నిజాయితీని చాటుకున్నారు. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి 8.59 సిద్దిపేట డిగ్రీ కాలేజీ ఎదురుగా విద్యుత్ భవన్ దగ్గర ఓ వ్యక్తి పడిపోయాడని 108 డిస్పాచ్ కాల్ వచ్చింది. వెంటనే గుర్రాలగొంది అంబులెన్స్ 108 వాహనం సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. అతను మద్యం మత్తులో ఉండగా దగ్గరలోని సిద్దిపేట ప్రభుత్వ జనరల్ దవాఖానకు తరలించారు. అతడి వద్ద లభించిన రూ.7700, బంగారాన్ని దవాఖాన పోలీస్ ఔట్‌పోస్ట్ వాళ్లకు అందజేశారు. ఆ తర్వాత ఆ వ్యక్తి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా అతడి భార్య వచ్చింది. అతని వద్ద లభించిన రూ. 7700, బంగారం దవాఖాన సిబ్బంది అతడి భార్యకి అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గజ్వేల్, మే 24: బంగ్లావెంకటాపూర్ 33కేవీ విద్యుత్ లైన్ నిర్వాహణ పనుల కారణంగా శనివారం ఉదయం 8నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ మారుతి తెలిపారు. ధర్మారెడ్డిపల్లి, ఎల్కల్, బేగంపేట, మజీద్‌పల్లి, బంగ్లావెంకట